


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 23 జూలై 2024
పేజీలు 8

# అధికారులు ప్రజలకు... జవాబుదారీగా ఉండాలి





- ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి.
- రెగ్యులర్ పనులతో పాటు ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు వేగవంతం చేయాలి.
- రోడ్లపై గుంతలను వెంటనే మరమ్మతులు చేయాలి:
- ప్రత్యేక అధికారులు వారంలో నాలుగు రోజులు వారికి కేటాయించిన మండలాలలో పర్యటించాలి.

## –జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు ప్రజలకు జవాబుదారీగా తరంగా ఉండడంతో పాటు సమయపాలన పాటించాలన్నారు . రెగ్యులర్ పనులతో పాటు ప్రభుత్వ ప్రాధాన్య అంశాలను వేగవంతంగా జిల్లాలో అమలు చేయాలని అధికారులకు సూచించారు . ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

వివరాలు 6లో

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి





జగదేవపూర్,మేజర్ న్యూస్. : ప్రతీ ఒక్కరూ తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బతికించుకునే భాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు.సోమవారం జగదేవ్ పూర్ మండలంలోని నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ సెంటర్, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాల, మరియు జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా 2015 నుండి నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు రాక మూతపడడంతో వారు సందర్శించి విద్యా సంవత్సరంలో గ్రామాల్లో ప్రజలను ప్రోత్సాహించి పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులను ఓప్పించినందుకు విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్ లేరని, అలాగే మరుగుదొడ్లు తాగునీటి వసతి కల్పించాలని, పాఠశాల ఆవరణ ప్రహరీ గోడ బాగుంది కాని కుక్కలు లోనికి పోకుండా పెద్ద గేట్ ని ఏర్పాటు చెయ్యాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ని కోరారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హమీ ఇచ్చారు.అన్ని పాఠశాలల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.కెజిబివి పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు గణితంలో గుణితాలకు సంబంధించిన సబ్జెక్ట్ ని బోధించారు. ఎదైనా సబ్జెక్ట్ నేర్చుకోవాలి అనుకుంటే సబ్జెక్ట్ గుర్చి పూర్తి అవగాహన కలిగి ఉండి షార్ట్ కట్ మెథడ్ లో సమస్యలు పరిష్కరించేలా ఆలోచించాలని, లాంగ్వేజెస్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ రెగ్యులర్ గా మాట్లాడుతూ ఉంటేనే సబ్జెక్టు వస్తాయని, తెలుగు మన మాతృభాష మనం రోజు ఇంట్లో బయట అందరూ అదే భాషను మాట్లాడటం వల్ల సులభంగా అర్థమవుతుంది

వివరాలు 6లో

# ప్రభుత్వ... లక్ష్యాలు నెరవేర్చాలి

- ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చాలి
- అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల్లో వేగం పెంచాలి :
- వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ పథకాల పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ డి ఓ సి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పురోగతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం జిల్లా అధికారులు సంబంధిత శాఖల పనితీరు రివ్యూలు క్షేత్రస్థాయి పర్యటనలు, డెంగ్యూ మలేరియా వ్యాధులు సాగకుండా ప్రజలను రక్షించడం, వన మహోత్సవ కార్యక్రమం, మహిళా శక్తి పథకం, మన ఊరు మనబడి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎడ్యుకేషన్, వాటర్ సప్లై శానిటేషన్ తదితర అంశాలు మౌలిక సదుపాయాలు కల్పన, శాఖాపరమైె
అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యటించి లోటుపాట్లను సవరించుకొని ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు డెంగ్యూ మలేరియా ప్రజలకు సోకకుండా పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు ఇందుకు గాను ఆశ ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ నిబద్ధతతో పనిచేయలన్నారు వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు మహిళా శక్తి పథకం పగడ్బందీగా అమలు చేయాలని చెప్పారు.

వివరాలు 6లో

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలి

చేర్యాల మేజర్ న్యూస్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొమురవెల్లి దేవస్థానానికి ఆదివారం రోజున చేర్యాలకు వచ్చిన సందర్భంలో చేర్యాల ప్రాంతద్రోహి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇచ్చిన సలహా మేరకు మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని చేర్యాల ప్రాంత చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట మండలాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఎనిమిది సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లాలో కొనసాగుతున్నారని మళ్లీ ఈ మండలాలను జనగామ జిల్లాలో కలుపుతానన్నడం ఇక్కడి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా తీన్మార్ మల్లన్న మాటలు ఉన్నాయని, వెంటనే జనగామ జిల్లాలో కలిపే మాటలను వెనుకకు తీసుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న మాటలను వెనక్కు తీసుకోవాలని చేర్యాల అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతానికి తరచుగా ద్రోహం తలపెడుతున్న చేర్యాల ప్రాంతద్రోహి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో మాట్లాడించినట్లుగా ఈ మాటలు ఉన్నాయని వీటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని గత కొంతకాలంగా చేర్యాల ప్రాంతం సిద్దిపేట జిల్లాలోనే కొనసాగుతూ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, అదేవిధంగా గతంలో చేర్యాల నియోజకవర్గంగా కొనసాగే దాన్ని రద్దు చేయడం జరిగిందని మళ్లీ చేర్యాలను నియోజకవర్గ కేంద్రంగా పునరుద్ధరించాలని చేర్యాల ప్రజలు పోరాడుతుంటే ఇందుకు భిన్నమైన వ్యాఖ్యలను చేయడం చేర్యాల ప్రాంత ప్రజలు సహించరని చేర్యాల ప్రాంత ప్రజల మనోభావాలకు భిన్నంగా వ్యవహరిస్తే చేర్యాల ప్రాంత




ప్రజలను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో భారీ పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడుతుందని ఈ పోరాటాల తోనే చేర్యాల ప్రాంతద్రోహులకు సరైన గుణపాఠం చెప్పాలని, చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా పాత నియోజకవర్గ కేంద్రంగా సాధించేందుకు ప్రజలంతా సిపిఎం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, దూల్మిట్ట మండల బాధ్యులు చొప్పరి రవికుమార్,చేరియాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్, అత్తిని శారద, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి, బోయిన మల్లేశం, దర్శనం రమేష్, తేలు ఇస్తారి, ఆముదాల రంజిత్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బక్కేల్లి బాలకిషన్, విష్ణుమూర్తి, చక్రపాణి, ఎల్లయ్య, బాలస్వామి, బ్రహ్మయ్య, తాడూరి భరత్, మైసంపల్లి రాహుల్, శనిగరం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ఆడిటింగ్ నిర్వహణ



జన్నారం మేజర్ న్యూస్:గత విద్యా సంవత్సరంలో పాఠశాలల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులపై సోమవారం పటాన్చెరులో ప్రభుత్వ పాఠశాలల 2023-24 సంవత్సరం యొక్క గ్రాంట్ ఆడిట్ నిర్వహణ సర్వ శిక్ష అభియాన్ అధికారులచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల నోడల్ ఆఫీసర్ కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు కవిత, అంజయ్య,ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చానులతో అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు.. ఆలయ ధర్మకర్త విగ్రహం వేణుగోపాల్ గౌడ్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఉదయం నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.. కాగా మంగళవారం అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు.. అధిక సంఖ్యలో బోనాల ఉత్సవాలు మహిళలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.. కళ్యాణ మహోత్సవాన్ని అధిక సంఖ్యలో మహిళలు పెద్దలు.. ప్రజలు తిలకించారు.

# ఫుడ్ సెంటర్లను పరిసరాలను పరిశీలించిన ఎంపీడీవో

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలో ఉన్న చికెన్ సెంటర్ లను హోటల్ పరిసరాలను సోమవారం ఎంపీడీవో రామ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ చికెన్ సెంటర్లు హోటల్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఎంచుకోవాలన్నారు. శుభ్రమైన నీటితో మాంసము ఉత్పత్తులను శుభ్రం చేయాలని మంచి నీరు వాడుతూ ఈగలు దోమలు వాడకుండా పరిసరాలను ఎప్పటికీ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యమైన మాంసా ఉత్పత్తులను హోటళ్లలో వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలన్నారు. నిబంధనల ఉల్లంఘిస్తూ నాసిరకం మాంసం కానీ ఆహార పదార్థాలు కానీ విక్రయిస్తే జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకుంటామని చికెన్ సెంటర్ నిర్వాహకులకు చికెన్ సెంటర్ నిర్వాహకులకు హోటల్ చికెన్ సెంటర్ నిర్వాహకులకు హోటల్ చికెన్



సెంటర్ నిర్వాహకులకు హోటల్ చికెన్ సెంటర్ నిర్వాహకులను హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ రజిత

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ రజిత సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ తరచుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టూ మురికి నీరు నిలవకుండా పాడైన పాత్రలలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. నిల్వ ఉంచిన నీటిలో దోమలు చేరి దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రబలుతాయి అన్నారు. జ్వరం దగ్గు జలుబు లాంటి లక్షణాలు కనిపించిన రెండు లేదా మూడు రోజుల వరకు



తగ్గకపోతే తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మొదటి ఇంటర్నేషనల్ మెమోరియల్ ఆర్ట్స్ 2024 కరాటే కుంగ్ ఫ్ పోటీలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మొదటి ఇంటర్నేషనల్ మెమోరియల్ ఆర్ట్స్ 2024 కరాటే, కుంగ్ ఫ్ మెగా కప్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గుడలో జరిగింది. ఈ మెగా కప్పులో మన సదాశిపేట పట్టణనికి చెందిన విద్యార్థులు వారి యొక్క ప్రతిభ కనబరిచారు. ఈపోటీలో మొదటి బహుమతి 15 గోల్డ్ మెడల్స్, రెండవ బహుమతి 32 సిల్వర్ మెడల్స్, మూడవ బహుమతి 28 బ్రోంజ్ మెడల్స్ బహుమతులు గెలుపొందడం జరిగింది. వారిని మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ విద్యార్థులను సత్కరించి అభినందించడం జరిగింది. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండి సాజిద్ షఫీ మాస్టర్, మొహమ్మద్ మాస్టర్, ముజీబ్ మాస్టర్, జహీర్ మాస్టర్, అశోక్ మాస్టర్, చిన్న మాస్టర్, కోటి మాస్టర్, నవీద్, అయాజ్, సమీర్, బహదూర్, హరీష్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిజెపి మండల స్థాయి కార్యవర్గ సమావేశం

## మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్

ోని బిజెపి కార్యాలయంలో మండల స్థాయి బిజెపి కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు... ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణిత హాజరుకానున్నట్లు ఆయన వివరించారు.. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బూత్ స్థాయి బిజెపి అధ్యక్ష కార్యదర్శులతోపాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు...



# భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం

**జిన్నారం సిఐ సుధీర్ కుమార్**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని సిఐ సుధీర్ కుమార్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సురక్షిత ప్రయాణం కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ అమలు చేస్తుందన్నారు.ఏదైనా అత్యవసర సమయంలో ఆటో డ్రైవర్ సీట్ వెనకాల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి స్క్రీన్ షాట్ తీసి పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే ఆపదను గుర్తించి స్పందిస్తారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పోలీసులు ఆటోలకు మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కరింగ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ ఐ నాగలక్ష్మి, పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పుల్కల్ మండలంలో ప్రజావాణి ప్రారంభం

## మొదటి రోజు 8 దరఖాస్తుల : తహసిల్దార్ కృష్ణ



పుల్కల్ మెజర్ న్యూస్; మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభించారు ప్రారంభించిన మొదటి రోజు 8 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ కృష్ణ తెలిపారు రానున్న రోజుల్లో ప్రజలు తమ సమస్యలు ప్రజావాణిలో తెలుపుటకు మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీనివాస్, డాక్టర్ సాయికిరణ్, ఎంఈఓ శంకర్, పి ఆర్ ఏఈ శశి కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్, మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు.. ఆలయ ధర్మకర్త విగ్రహం వేణుగోపాల్ గౌడ్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఉదయం నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.. కాగా మంగళవారం అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు.. అధిక సంఖ్యలో బోనాల ఉత్సవాలు మహిళలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.. కళ్యాణ మహోత్సవాన్ని అధిక సంఖ్యలో మహిళలు పెద్దలు.. ప్రజలు తిలకించారు..



# ఉపాధి హామీ పనులపై సమీక్ష



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులపై సోమవారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.. అన్ని గ్రామాలలో మొక్కలు నాటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఉపాధి హామీలో చేపట్టి వివిధ రకాల పనులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.. రైతులకు పాంపర్స్ పశువుల షెడ్డు తదితర పండ్ల గురించి అవగాహన కల్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏపీఓ నవాజుద్దీన్. టి ఏ లు స్వాతి వినోద.. సిబ్బంది ఉపేందర్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ మహోత్సవం సంపూర్ణం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం చౌకీమఠంలో జూలై 13 నుండి గురుపౌర్ణమి జూలై 21 వరకు కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న అత్యంత అద్భుతమైన అజరామమైన శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ మహోత్సవము మరియు సామూహిక ఇష్ట లింగా అర్చన గురు పౌర్ణమి నాడు సమాప్తి జరిగిందని అధ్యక్షులు చీల మల్లన్న తెలియజేయండి జరిగింది. గురు పౌర్ణమి పురస్కరించుకొని జగద్గురువుల వారిని అత్యంత భక్తి పారవశ్యముతో ఇష్ట లింగార్చన గురువుగారి పాదపూజ విశేషమైనటువంటి పుష్పమాలికలతో బిల్వపత్రాలతో స్వామివారిని సేవించినట్లు ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. తదుపరి సాయంకాలం రథం లో జగద్గురుల వారిని చౌకీ మఠం నుండి సదాశివపేట పురవీధుల గుండా మేల తాళాలతో వీర మహేశ్వర పురంతులతో ఖడ్గాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం ,కోశాధికారి పలుమామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బస్వరాజ్, కొవ్వూరి విజయ్ కుమార్, మరియు అర్చక పురహితులు, గౌరవ కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుంచి కాపాడండి

**జిన్నారం తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన ఉన్న కాలనీవాసుల ఆవేదన**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందర ఉన్న కాలనీలో కోతుల బెడద అధికంగా ఉంది సాయంత్రం పూట కాలనీలో ఆడుకుంటున్న చిన్నారులపై కోతులు ఒక్కసారిగా దాడి చేయడంతో చిన్నారులు భయాందోళనలకు గురయ్యారని అక్కడనుండి వారు తప్పించుకోవడంతో ఎవరికి ఏమి కాలేదని కాలనీవాసులు తెలిపారు.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

# పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో ఈ రోజు సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం తహసీల్దార్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది. ఇట్టి ప్రజా వాణి కార్యక్రమంలో నాలుగు అర్జీలు రావడం జరిగినదన్నారు. ఇట్టి అర్జీలను తొందరగా పరిష్కారం చేస్తామని అర్జీదారులకు తెలుపడం జరిగిందన్నారు. ఈ ప్రజా వాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉంటుంది కావున ఇట్టి ప్రజా వాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోనగలరని తహసీల్దార్ తెలుపడం జరిగింది.



# ప్రభుత్వ పాఠశాలల ఆడిటింగ్ నిర్వహణ

జిన్నారం మేజర్ న్యూస్:గత విద్యా సంవత్సరంలో పాఠశాలల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులపై సోమవారం పటాన్చెరులో ప్రభుత్వ పాఠశాలల 2023-24 సంవత్సరం యొక్క గ్రాంట్ ఆడిట్ నిర్వహణ సర్వ శిక్ష అభియాన్ అధికారులచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల నోడల్ ఆఫీసర్ కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు కవిత, అంజయ్య,ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమం

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ :. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో సోమవారం శిక్ష సప్తః కార్యక్రమాన్ని నిర్వహించారు.. పెద్ద శంకరంపేట లోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశం పాల్గొని టిఎల్ఎం మేలాను పరిశీలించారు.. బొమ్మల తయారీ నీటి సంరక్షణ పొదుపు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



# భారీగా రసాయన వ్యర్థ జలాలు విడుదల

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ముసుగులో ప్రజాఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న హెట్రో లాబ్స్ లిమిటెడ్ పరిశ్రమ యజమాన్యం**

**వ్యర్థ జలాల విడుదలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న జేఏసీ కమిటీ సభ్యులు,టాస్క్ ఫోర్స్ బృందం**

**భూమి,వాయు కాలుష్యాలతో ప్రజలు సతమతం : పిసిబి అధికారులకు ఫిర్యాదు**







జిన్నారం మేజర్ న్యూస్:ఏమాత్రం నిబంధనలను పట్టించుకోకుండా ఇష్ట రాజ్యాంగ ఓ పరిశ్రమ రసాయన వ్యర్థ జలాలను భారీ స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ముసుగులో బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడంపై పారిశ్రామిక వాడ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని హెట్రో లాబ్స్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం ప్రజాఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా పరిశ్రమ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి నేరుగా బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థ జలాలను విచ్చలవిడిగా భారీ స్థాయిలో విడుదల చేయడంపై జేఏసీ కమిటీ సభ్యులు గమనించి టాస్క్ ఫోర్స్ అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.పరిశ్రమ వద్దకు చేరుకొని ఆదివారం రాత్రి 12:00 గంటలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా భారీగా రసాయన వ్యర్థ జలాలను విడుదల చేస్తుండగానే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పిసిబి అధికారులకు సమాచారం ఇచ్చారు.ఆపై డయల్ 100 కి ఫిర్యాదు చేయగా బొల్లారం పోలీసులు వెంటనే స్పందించి పరిశ్రమ వద్దకు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా ప్రజారోగ్యాన్ని భద్రతను భూమి,వాయు కాలుష్యంతో తీవ్ర స్థాయిలో దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని పారిశ్రామిక వాడ ప్రజలు జేఏసీ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే భూగర్భ జలాలు పూర్తిగా కాలకూట విషంలా మారాయని, మానవ మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి వర్షం లేకున్నా,ఇలా వర్షం కురిసినప్పుడల్లా పరిశ్రమ యాజమాన్యం ఇదే తీరుగా బహిరంగ ప్రదేశాలను కలుషితం చేస్తూ ప్రజా ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారని దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి హేట్రో ల్యాబ్స్ లిమిటెడ్ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కాజిపల్లి గ్రామస్తులు జేఏసీ కమిటీ చైర్మన్ దండే రమాకాంత్ డిమాండ్ చేశారు. సమస్యపై ఎన్నిసార్లు విన్నవించిన పిసిబి అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారని జేఏసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య నివారణకు తాము చేస్తున్న పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఈ వ్యవహారంపై జేఏసీ కమిటీ సభ్యులు రాష్ట్ర పిసిబి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, టాస్క్ ఫోర్స్ బృందం,అరికల మహేష్,నాగరాజు, గ్రామస్తులు, స్థానిక పోలీసులు, కానిస్టేబుల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



రేగోడు సూర్య– మేజర్ న్యూస్:కొత్త గా పాస్ బుక్ వచ్చిన రైతులు మరియు గత ఏడాది రైతు బీమా నమోదు చేసుకొని రైతులు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం రేగోడు మండల వ్యవసాయ అధికారి జావిద్ తెలిపారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు బీమా కోసం మీ వయస్సు 18 నుండి 59(14-08-1965 నుండి 14-08-2006) సంవత్సరాల మధ్య ఉన్నట్లయితే ఆగస్టు 4వ తేదీలోగా కావాల్సిన ధృవపత్రాలు 1.రైతు బీమా దరఖాస్తు ఫారం, 2. పట్టా పాస్ బుక్ జిరాక్స్, 3. ఆధార్ కార్డు జిరాక్స్, 4. నామిని ఆధార్ కార్డు జిరాక్స్. తీసుకొని మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోగలరుని తెలిపారు. రైతు బీమా తప్పుల సవరణ కోసం ఈ నెల 29వ తేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# నేడు బిజెపి మండల స్థాయి కార్యవర్గ సమావేశం

## మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: ఈనెల 23న పెద్ద శంకరం పేటలోని బిజెపి కార్యాలయంలో మండల స్థాయి బిజెపి కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు... ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణిత హాజరుకానున్నట్లు ఆయన వివరించారు.. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బూత్ స్థాయి బిజెపి అధ్యక్ష కార్యదర్శులతోపాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచనలు

## ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ









మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న136 అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-18, ధరణి భూ సమస్యలు-36,, పింఛన్లు కొరకు-08, రుణమాఫీ-07, ఇతర సమస్యలు-67 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై రాజయ్య



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: సైబర్ నేరాలపై స్థానిక ఎస్సై రాజయ్య రేగోడు బస్టాండ్ లోని గాంధీ చౌక్ వద్ద సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో లింకులు పెట్టిన ఫోన్ చేసిన ప్రజలు స్పందించవద్దని వాళ్లు పెట్టిన లింకులూ ఓపెన్ చేసిన ఫోన్లో మన ఆధార్ నెంబర్ బ్యాంకు వివరాలు వాళ్లు పెట్టిన ఓటీపీ వివరాలు చెప్పిన మోసపోతారని తెలిపారు. మన ఫోన్లకు హై సెక్యూరిటీ పాస్వర్డ్ లు పెట్టుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య ,పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పుల్కల్‌లో శ్రీధ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవం

**తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలి**
**ఆసుపత్రి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి**





పుల్కల్ మేజర్ న్యూస్; మండల పరిధిలోని మారుమూల గ్రామాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఇతర పట్టణాల లో ఉన్న కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రమైన పుల్కల్ గ్రామంలో శ్రీధ ప్రైవేటు ఆసుపత్రిని సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు నూతనంగా ప్రారంభించిన ఆసుపత్రి వైద్యులు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు అంతేకాకుండా 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉంటారని రోగులకు కావలసిన పలు రకాల టెస్టుల యంత్రాలను కూడా ఈ ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉంచారన్నారు ప్రజా సేవే ధ్యేయంగా ఈ ఆసుపత్రి సిబ్బంది పనిచేయాలని అన్నారు ఇలాంటి మారుమూల గ్రామంలో ఇంత పెద్ద కార్పొరేట్ ఆసుపత్రి పెట్టడం సంతోషదాయకం అన్నారు ఇకనుండి ఆయా గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా శ్రీధ ఆసుపత్రి లో అనుభవం ఉన్న ఎంబిబిఎస్ డాక్టర్లతో ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం చేయించుకోవాలన్నారు వివిధ గ్రామాల ప్రజలు వైద్య సేవలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆస్పత్రి మేనేజ్మెంట్ డైరెక్టర్ బి ఎం ఎస్ యాదగిరి 24 గంటలు ప్రజల కోసం అందుబాటులో ఉండి వైద్య సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ ఎమర్జెన్సీ ఫిజీషియన్. డాక్టర్ నరేష్ యాదవ్ ఆర్థోపెడిక్ డాక్టర్ కిరణ్ చావుల్ గైనాలజిస్ట్. డాక్టర్ సుస్మిత గైనకాలజిస్ట్. డాక్టర్ హీమా బిందు జనరల్ ఫిజీషియన్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, అంజయ్య, మిన్పూర్ మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, బోయిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడమటి యాదగిరి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఇమ్రాన్, సిడి ఆర్ యువసేన అధ్యక్షుడు విక్రమ్, మాజీ ఉప సర్పంచ్ మన్నే విట్టల్, నిరంజన్, ఎం పోచయ్య, యాదయ్య, ఎం శ్రీనివాస్, ఇస్మాయిల్, భాస్కర్, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంబాద్ ప్రభుత్వ పాఠశాలలో దుస్తుల పంపిణీ



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం చేఅందజేసిన దుస్తులను సోమవారం నాడు గ్రామ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు పాఠశాలలోని విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు విష్ణువర్ధన్ గ్రామ సంఘం లీడర్లు సత్యమ్మ మాధవి గ్రామ పెద్దలు యాద గౌడ్ రామా గౌడ్ రాజు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి ఏలో చేర్చాలి

**- తహశీల్దారుకు వినతి పత్రం**



పాపన్నపేట మేజర్ న్యూస్: తెలంగాణలో ఉన్న ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని కోరుతూ సోమవారం నాడు పాపన్నపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు గారికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కివెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ మత్స్య సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపి ఛైర్మన్ మరియు పాలకమండలి ని నియమించాలని , చేపపిల్లల కోసం నిధులు నేరుగా సొసైటీ ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు చంద్రయ్య నాని చామంతుల కిరణ్ భూమేష్ గోపాల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్‌టిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా నాగేందర్





రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా టిఆ అధ్యక్షుడు మెంగర్తి ప్రణీద్ కుమార్ ఆధ్వర్యంలో రామాయంపేట మండలం పరిధిలోని దామరచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటైన సమావేశానికి ముఖ్యఅతిథిగా టి ఆర్ పి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రణీత్ కుమార్ హాజరై నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రామాయంపేట మండల టిఆర్టిఎఫ్ అధ్యక్షునిగా వి నాగేందర్ ప్రధాన కార్యదర్శిగా పి నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ గత ప్రమోషన్లు ట్రాన్స్ఫర్ లలో ఏర్పడిన ఖాళీలు నింపడానికి ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్ గౌడ్ నిజాంపేట మండల అధ్యక్షుడు నవీన్ రత్నాకర్, జిల్లా బాధ్యులు దేశపతి మోహన్ శర్మ, గొడిసెల ప్రభాకర్, ఎం రమేష్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రావు, మద్ది శేఖర్, కె హరి ప్రసాద్ అయిత సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# నాగ్సానిపల్లి ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా



పాపన్నపేట మేజర్ న్యూస్: జాతీయ విద్యావిధానం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'శిక్ష సప్తాహ' కార్యక్రమం లో భాగముగా సోమవారం నాడు నాగ్సానిపల్లి ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా నిర్వహించడం జరిగింది. స్థానికంగా అందుబాటులో ఉన్న సామాగ్రిని ఉపయోగించి అన్ని సబ్జెక్టుల్లో టిఎల్ఎం తయారు చేసి ప్రదర్శించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నీలకంఠం గారు పాల్గొని అన్ని ప్రదర్శనలను తిలకించి ఉపాధ్యాయులను అలాగే విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ఖీఒఓ లను ఉపయోగించుకొని తరగతి వారిగా కనీస సామర్థ్యాలు సాధించి మెరుగైన ఫలితాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, అశోక్ కుమార్,సిద్దేశ్వర్, ముజీబ్,రేఖ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజులని బిసి ఏలోకి మార్చాలి

**రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకుతెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజుల అందరిని బీసీ డి నుండి ఏ లో మార్చాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి కి సోమవారం జిల్లా కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ముదిరాజులు చాలా సంవత్సరాలుగా అనేక రంగాలలో వెనుక ఉన్నారని ప్రభుత్వం వెంటనేమార్చాలని బిసి డి నుండి బీసీ ఏలోకి అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు సప్పన్నదేవ్, ఎట్టయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తు

రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రజావాణిలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు నిజాంపేట మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.కలెక్టర్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే పట్టా సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ప్రస్తుత గవర్నమెంటు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆదేశాలు ఇచ్చిన తర్వాత పట్టా సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. నిజాంపేట నూతన మండలంగా ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తున్న పత్రికా రిపోర్టర్లకు వెంటనే ప్రభుత్వం స్పందించి ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని మండల రిపోర్టర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, సాక్షి భరత్ రెడ్డి, ఆంధ్రప్రభ జీడి చంద్రకాంత్ గౌడ్, నమస్తే తెలంగాణ బండారి సిద్ధ రాములు,వి6స్వామి,ప్రజా పక్షం దుబాసి సంజీవ్,వార్త నవీన్ రెడ్డి, తెలుగు ప్రభ పన్యాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు...

# జవాబుదారీగా ఉండాలి

*మొదటిపేజీ తరువాయి...*
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లా అధికారులు కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని, పనిలో నాణ్యత ఉండేలా చూడాలని, పరిపాలన పట్ల, జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, పనివేళల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని,ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని అన్నారు. కాగా ఈ సోమవారం సైతం ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పెన్షన్లు, భూముల సర్వే, సదరం సర్టిఫికెట్లు, భూముల వ్యవహారాలు , జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని,ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని,మండల,గ్రామ స్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులు వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఫిర్యాదుల పరిష్కారం పై పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని,ఒక వేళ పిర్యాదు పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలను తెలియజేయాలని అన్నారు. సోమవారం 55 ఫిర్యాదులను ప్రజలు సమర్పించారు.ఇందులో రెవెన్యూకు సంబంధించి 33 రాగా మిగతా 22 వివిధ అంశాలకు సంబంధించి ఉన్నాయి.ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా తయారయ్యాయి వెంటనే రోడ్ల మర మత్తు పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారులు వారంలో 4 రోజులు తప్పనిసరిగా వారి మండలాలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. పరిశీలనలో భాగంగా ఎస్ సి , ఎస్ టి , బి సి వసతిగృహాలను తనిఖీలు చేయాలనీ ఆదేశించారు . అక్కడి సమస్యలు పరిశీలించాలని , విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రై డే నిర్వహించాలని ప్రత్యేకాధికారులను ఆదేశించారు , ప్రతి గ్రామా పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు శానిటేషన్ పనులు చేయిస్తున్నారలేదా పరిశీలించి రిపోర్ట్ సమర్పించాలన్నారు. జిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్నందున , ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు , అకస్మాత్తుగా వాగులు పొంగే అవకాశాలు ఉన్నందున ప్రజలు వాటి వద్దకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీచేయాలన్నారు . భారీ వర్షాలకు కూలి పోయే స్థితిలోవున్న పాత ఇండ్లను గుర్తించి ప్రాణనష్టం జరుగ కుండా చర్యలు చేపట్టాలని అన్నారు . నిర్వాసితులను అక్కడి నుండి ఖాళీ చేయించాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమము లో జిల్లా లక్ష్యం 35,88,000 , ఇప్పటివరకు 45 శాతం పూర్తయిందని అన్నారు . జిల్లాలో శాఖల వారీగా లక్ష్యాన్ని నెరవేర్చాలని ఆదేశించారు.హరిత హారం లక్ష్య సాధనలో వెనుకబడివున్నామని అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు జాతీయ రహదారులకు ఇరువైపులా , మొక్కలు నాటాలని , హోమ్ ప్లాంటేషన్ , అవెన్యూ ప్లాంటేషన్ , ప్రభుత్వ ఖాళీస్థలాలలో విరివిగా మొక్కలు నాటాలని, ఈ నెల చివరి వరం లోగా నూరు శతం నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. వర్షకాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు . పారిశుధ్య లోపం కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున శానిటేషన్ పరంగా ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేయాలనీ అన్నారు . రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని అన్నారు . జిల్లా లో దోమలనివారణ కు గట్టి చర్యలు అమలుచేయాలని చర్యలు చేపట్టాలని తెలిపారు . మండల ప్రత్యేకాధికారులు శానిటేషన్ పరంగా చర్యలు తీసుకోవాలి , మండలాలకు చెందిన అధికారులతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో మహిళా శక్తి పథకం గురించి ఎస్ హెచ్ జి గ్రూపులతో సమీక్షలు నిర్వహించి ఆ యాప్ స్కీం లను గ్రౌండ్ చేయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ భవిత జూనియర్ కళాశాలలో బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో కళాశాల విద్యార్థులకు మాతృశ్రీ హాస్పటల్ మరియు మాతృసి డయాగ్నస్టిక్ వారి సహకారంతో డాక్టర్ చంద్రశేఖర్ ఎంబిబిఎస్ డిఏ సార్, ల్యాబ్ టెక్నీషియన్ మచ్చేందర్ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ మా భవిత విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేసిన మాతృశ్రీ హాస్పటల్ డయాగ్నస్టిక్ వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. కళాశాల విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రమశిక్షణతో కూడిన చదువును కొనసాగిస్తూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ ఏం బాలరాజు డైరెక్టర్లు మధుకర్ రెడ్డి రాజు భవిత అధ్యాపకు బృందం మాతృశ్రీ హాస్పటల్ సిబ్బంది భవిత విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో వర్షాలు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు

# ఆన్లైన్ ఎంట్రీ పై కలెక్టర్ టెలికాన్ఫిరెన్సులో సమీక్ష

- జిల్లాలో ఇంకా మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం.
- వరదలు వస్తే వాగులు వంకలు వైపు ప్రజలు వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.
- జిల్లా అధికారులు,తాసిల్దార్ లు, ఆర్డీవోలు ఎంపీడీవోలు హెడ్ క్వార్టర్ లోనేఉండాలి –జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో ఇంకా మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఆర్ డి ఓ లు , తహసిల్దార్ లు,ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు , సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. వాతావరణ కేంద్రం హెచ్చరికల ఆధారంగా ఇంకా మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున , వరదల కారణంగా నష్టాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువు కట్టలు కుంటలు తెగి పోకుండ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రతి ప్రాంతం పై అధికారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు వరదలు పై అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు ఎంపీడీవోలు తాసిల్దార్ లు కోఆర్డినేషన్తో ప్రమాదం జరిగే అవకాశం ఉన్న ఏరియాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . వాతావరణ శాఖ అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు తాసిల్దార్ లు, ఆర్డీవోలు ఎంపీడీవోలు హెడ్ క్వార్టర్ లోనే ఉండాలన్నారు . భారీ వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇండ్లు కార్యాలయాలను గుర్తించి వాటిని ఖాళీ చేయించాలన్నారు. నిర్వాసితులను అక్కడి నుండి తరలించాలన్నారు. భారీ వర్షాలు వరదలు వచ్చినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యల కు అవసరమైన ఏర్పాటు చేసుకోవాలన్నారు. కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలని ప్రతి వార్డులను కవర్ చేయాలని వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఆశ వర్కర్లు ,ఏఎన్ఎం తో వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల లో తాగునీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ధరణి ఫిర్యాదులు , ప్రజావాణి దరఖాస్తులు వెంట వెంటనే ఆన్లైన్ చేయాలి. అని అధికారులు ఆదేశించారు.ధరణి, ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ లోఉన్న ధరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన , సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. దరఖాస్తుల సత్వర పరిశీలన కోసం అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు . ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సేషన్ , పి ఓ బి , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. కోర్టు కేసులు, పిఓబి కేసులు అన్నింటిని పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంప్రదించాలని, వీలైనంత తొందరగా పెండింగ్ లేకుండా చూసుకోవాలని, తప్పులు చేయకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మ్యుటేషన్, సక్సేషన్, నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్, పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్, టీఎం–33 తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలన్నారు. టీఎం–33 లో తిరస్కరించినవి ఉంటే వెంటనే కలెక్టరేట్ కు పంపించాలి . సక్సేషన్ రికార్డులు కలెక్టరేట్ కు పంపినప్పుడు లీగల్ ఎయిడ్ సెర్టిఫికెట్ జతచేసి పంపాలన్నారు . వారి కుటుంబసభ్యులు వివరాలు తహసీల్దారులే నిర్ధారించాలని తెలిపారు .ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓ లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఆదేశించారు . ఈ టెలికాన్ఫిరెన్సు లో సమీక్ష రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ డీఓ లు ,తహసీల్దార్ల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

*మొదటిపేజీ తరువాయి...*
మాట్లాడుతాం. అలాగే హిందీ, ఇంగ్లీష్ లలో కూడా పాఠశాల, ఆవరణలో తరచూ మాట్లాడుతూ ఉంటే ఆ సబ్జెక్టులు కూడా సులభంగా అర్థం చేసుకోవడం, చదవడం మాట్లాడగలుగుతామని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారము భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ లాంటి అనేక పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయి. పిల్లలు ప్రవేట్ పాఠశాలల కాకుండా గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అలాగే పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్క ఫెసిలిటీ అందించే విధంగా తయారు చేస్తున్నాం. పాఠశాలలో మంచి వాతావరణాన్ని తయారు చేయడానికి వివిధ పాఠశాలలను తరచు పర్యవేక్షణ చేస్తూ ఉంటానన్నారు.జిల్లాలో మూతపడిన పాఠశాలలు, తక్కువ విద్యార్థులు గల పాఠశాలల పై ఎక్కువ శ్రద్ధ తీసుకొని తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు మోటివేషన్ మరియు కన్విన్స్ అయ్యేలా చేసే కార్యచరణ రూపొందించడం జరిగిందని దాంట్లో భాగంగానే మండలాల్లో గల పాఠశాలను పర్యటించడం జరుగుతుందని తెలిపారు. కేజీబీవీ సంబంధించి ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ సమస్య ఉన్నదని తెలుపగా సర్వేయర్ ని పిలిచి చుట్టూ డిమార్కింగ్ చేసి ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కలెక్టర్ వెంట స్థానిక ఆర్డిఓ ఆర్డిఓ బన్సీలాల్, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంపీడీవో యాదగిరి, మరియు విద్యాశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ... లక్ష్యాలు నెరవేర్చాలి

***మొదటిపేజీ తరువాయి...*** మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సంబంధించి స్థల పరిశీలన సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు . మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు నూరు శాతం అందించినప్పుడే ఉత్తమ పాలన అందించిన వారమవుతామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు సంబంధిత వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లూయిస్ ఫిలిప్ ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, శివసేన రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: లూయిస్ ఫిలిప్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రిటైల్ హౌస్ నుండి భారతదేశపు ప్రముఖ పురుషుల దుస్తుల బ్రాండ్, మహబూబ్ నగర్ లో తన మొదటి స్టోర్ను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. లూయిస్ ఫిలిప్, దాని అద్భుతమైన నైపుణ్యం, క్లాసిక్ శైలికి ప్రసిద్ధి చెందిన బ్రాండ్, ఈ ప్రతిష్టాత్మక ప్రయోగంతో భారతదేశం అంతటా తన ఉనికిని విస్తరిస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి హాజరయ్యారు.
కొత్త లూయిస్ ఫిలిప్ స్టోర్ మహబూబ్నగర్లోని హై స్ట్రీట్ అవుట్లెట్ గ్రౌండ్ ఫ్లోర్లో విశాలమైన 1165 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫరీదా కలియదన్, సి ఓ ఓ , లూయిస్ ఫిలిప్ మాట్లాడుతూ , "మహబూబ్ నగర్ పురుషుల ప్రీమియం దుస్తుల పరిశ్రమకు అనేక అవకాశాలను అందిస్తుంది. ఈ నగరానికి లూయిస్ ఫిలిప్ తమ వ్యాపారం మా నగరం అడుగిడడం మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . మా కొత్త స్టోర్ అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తెలంగాణలోని చక్కని అభిరుచి గల కస్టమర్లకు అసమానమైన షాపింగ్ అనుభవానని అందజేయడంతో పాటు, ప్రతి మనిషి యొక్క వార్డ్రోబ్ను మరింత ఎలివేట్ చేయడానికి రూపొందించిన మా తాజా సేకరణలను ప్రదర్శిస్తుంది. ఇక్కడ కమ్యూనిటీని స్వాగతించడానికి ఇక్కడ శాశ్వతమైన సంబంధాలను వినియంగదారులతో ఏర్పరచుకోవలని ఆశిస్తున్నాము అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, రిలయన్స్ మార్ట్ పక్కన షో రూమ్ ప్రారంభించినట్లు సంస్థ నిర్వహకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పిజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: బంజారాహిల్స్ డివిజన్ ఎన్. బి. టి నగర్ పి.జె.ఆర్ విగ్రహం పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురువందనం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. సంగీత నృత్యగురువులకు సత్కారం నిర్వహించారు. జర్నలిస్టు రత్నాకరశర్మకు నివాళులు అర్పించారు. రసమయి అధినేత డా.ఎంకేరాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంగీత నృత్యగురువు , ఆధ్యాత్మిక వేత్త అపర్ణ ,త్రినాథరావు ,అంజనికుమారి తదితరులు అతిథులుగా హాజరయ్యారు. కళాపీఠం చిన్నారులు సంగీతం, నృత్యోత్సవం లో పాల్గొని తమ ప్రతిభ చాటారు. 11మంది సంగీతనృత్యగురువులను సత్కరించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని సిటీ కల్చరల్ సెంటర్లో ఈ కార్యక్రమం జరిగింది.



బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు, హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకట్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బాలాజీనగర్ మార్వెల్ అపార్ట్మెంట్స్ లో జన్మదిన వేడుకల్లో కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , వెంకటేష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాముద్దీన్ గొప్ప ప్రజా నాయకుడు కావాలి

### అభినందించిన హిమాయత్ నగర్ కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నగర మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన నిజాముద్దీన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ,సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు నిజాముద్దీన్ ను శాలువతో సత్కరించి, మిఠాయి తినిపించి, అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హిమాయత్ నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన యువ క్యాడర్ ని తయారు చేయాలని అన్నారు. పార్టీ పట్ల విధేయుడుగా ఉంటూ అధినాయకులు చెప్పినట్లుగా నడుచుకోవాలని కోరారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉంటూ, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి గొప్ప ప్రజా నాయకుడు కావాలని ఆకాంక్షించారు. పార్టీకి నిరంతరం అందుబాటులో ఉంటూ. పార్టీ అభివృద్ధికి సైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ దంపతులు, ఇతర నాయకులకు నిజాముద్దీన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, ఇమ్రాన్, చైతన్య, జగదీష్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ నూతన గృహ నిర్మాణం



హైదరాబాద్ మెజర్ న్యూస్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ మరియు మధ్యతరగతి కోసం కొత్త గృహనిర్మాణ పథకం వంటి కార్యక్రమాల ద్వారా సరసమైన గృహాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను చూసి మేము సంతోషిస్తున్నాము అని సత్వ గ్రూప్ ఎండి బిజయ్ అగర్వాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్యలు 'అందరికీ హౌసింగ్' అనే భావనకు మద్దతు ఇస్తున్నాయి, అదే సమయంలో నివాసితులు తమ ఇంటి యాజమాన్యం యొక్క ఆకాంక్షను గ్రహించేలా చేస్తాయి. డెవలపర్లను సరసమైన గృహనిర్మాణ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహించడానికి వారికి ఆదాయపు పన్ను చట్టం కింద రాయితీని పొడిగించాలని మేము విశ్వసిస్తున్నాము. అదనంగా, గృహ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించడం చాలా కీలకం. తక్కువ వడ్డీ రేట్లు రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ కోసం డిమాండ్ను పెంచుతాయి, అదే సమయంలో హౌస్ ఫైనాన్స్ను మరింత అందుబాటులోకి తెస్తుంది. డెవలపర్ల కోసం మరింత సరసమైన ఫైనాన్సింగ్ ఎంపికలు కొత్త హౌసింగ్ డెవలప్మెంట్ల అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉప యోగపడతాయి మరియు మార్కెట్లోకి మరింత మూలధనాన్ని ఆకర్షించవచ్చు. కేంద్ర ప్రభుత్వం 'సింగిల్ విండో క్లియరెన్స్'ని పరిగణనలోకి తీసు కుంటుందని మరియు స్వామి నిధికి గణనీయమైన మద్దతునిస్తుందని మేము ఎదురు చూస్తున్నాము. ఈ మార్పులు రియల్ ఎస్టేట్ పరిశ్రమతో పాటు భారతదేశ ఆర్థిక వృద్ధిపై పెద్ద సానుకూల ప్రభావాన్ని చూపుతాయి అని అన్నారు.

## అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలపైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ లో బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ బీజేవైఎం నాయకులు కిరణ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫలహారం బండి ఊరేగింపు కు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు దయాకర్ తో కలిసి హాజరై కొబ్బరి కాయ కొట్టి తొట్టెల ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఆర్థికంగా బలపడాలని అన్నారు.

## కాంగ్రెస్ భేష్..



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల్లో హామీలు లో భాగంగా 1)తెలంగాణ రైతాంగానికి రుణమాఫీ చేసినందుకు 2)నిరుద్యోగుల కోరిక మేరకు గ్రూప్-2 నీ వాయిదా వేసినందుకు. 3) తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదం చేసినందుకు,5) జనవరి నుండి నిరుద్యోగ ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తు న్నందుకు 6) మూసినది ప్రక్షాళన చేస్తున్నందుకు 7) మెగా డీఎస్సీ నిర్వహిం చినందుకు మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నందుకు గాను సమాజ సేవకుడు శ్రీరామ ప్రతాప్ శ్రీ వాస్తవ కాంగ్రెస్ కు ధన్యవాదసలు తెలిపాడు. ఢిల్లీలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖార్గే ను ఈమెరకు కలిసానని తెలిపాడు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్

## అంగన్ వాడి నిర్వహణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి : చాంద్ పాషా.



సైఫాబాద్/మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో కోన సాగుతున్న అంగన్ వాడి కేంద్రాలో శిశువుల సంఖ్య అత్యంత దుర్భలంగా ఉందని సామాజిక సంక్షేమ సమితి అధ్యక్షులు మహ్మద్ చాంద్ పాషా రాష్ట ప్రభుత్వా నికి గుర్తు చేశారు, సోమవారం చాపెల్ రోడ్డు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేళ్ళల్లో ఉన్న అంగన్ వాడి సెంటర్ లల్లో కనీసం 10మండి పిల్లలు సైతం ఉండడం లేదని. అక్కడి సిబ్బందిలో కనీస భాద్యత పించడం కారణంగా గ్రామాల్లో, ఆయా ప్రదేశాల్లో సెంటర్ లకు పిల్లలను చేర్చుకోవడం లో విఫలం అవుతున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా టీచర్లకు ప్రభుత్వం ఇతర అనేక వైద్య పరమైన విధులు అదనంగా మోపడం కారణంగా వారు సెంటర్ లల్లో పిల్లలను చేర్చు కోవడం కష్టం గా మారింది. సుమారు 25మంది పిల్లలు ఉండేలా అంగన్ వాడి సెంటర్ ల రూపు మార్చాలని, అనుకూ లమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకుని తద్వారా టీచర్ లపై అదనపు భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయం టీచర్ లు. అక్కడి సిబ్బంది కి ఇబ్బంది లేకుండా వ్యవహా రించాలని చాంద్ పాషా విజ్ఞప్తి చేసారు.

# సమాజ సేవే లక్ష్యం !

### 'సహారా ఫౌండేషన్' ఛైర్మెన్ 'సహారా బేగం'



ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ ః సమాజసేవా లక్ష్యంగా గత 20యేళ్ళుగా కృషిచేస్తుంది సహారా ఫౌండేషన్ ఛైర్మెన్ సహారా బేగం(దిల ్షుక్నగర్).బీఏ విద్యార్హత.తెలుగు పండిట్. అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు, మైనార్టీ మహిళలకు, మహిళలకు సహారాబేగం సేవలు అందిస్తున్నారు. వారి అవసరాలను ,ఆరోగ్య సమస్యలకు వెంటనే స్పందించి సహాయం అందిస్తున్నారు. విద్య,ఉపాధి, ఇతర అవసరాలకు తన వంతు చేయూత నిస్తుంది సహారా బేగం. స్వచ్ఛంధసంస్థలతో కలసి తన సేవలను అందిస్తుంది సహారా బేగం. అన్నిమతాలకు చెందిన దైవాలపై సహారాబేగం పాడే భక్తిపాటలు వీనుల విందుగా ఉంటాయి. నగరంలోని పలు సంస్థలు సహారాబేగం సేవలకుగాను,గానానికి పలు అవార్డులతో సత్కరించాయి. శ్రీరాగరమ్య, భారత్ ఉమెన్స్ వరల్డ్,నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ,సూపర్ లేడీస్ గ్రూప్,నారి లక్ష్యసాధన ఫౌండేషన్ -సంస్థలనుండి అవార్డులను అందుకున్నారు. అవార్డులు ఇవే-బెస్ట్ సోషల్ వర్కర్,సౌందర్యవాహిని,మహిళాశిరోమణి జాతీయ పురస్కారం,సేవానంది అవార్డు,వాలెంటీన్స్డే అవార్డు,డైనమిక్ లేడీ లెజెండ్ అవార్డు-లను సహారాబేగం సాధించారు.సమాజసేవలో నిరంతరం ఉండటమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

## హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డివో కార్యాలయంలో సోమవారం పట్టణ బిజెపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబంధిత అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బిసి కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతామన్న హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారని బిజెపి నాయకులు ఆరోపించారు. గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలు ఇస్తామన్న హామీని కూడా విస్మరించారన్నారు. బిసిలకు ఇచ్చిన హామీలను వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లను, తహసిల్దార్ కార్యాలయాలను బిజెపి ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెందోట భూశంకరాచారి, పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, పట్టణ కోశాధికారి అకోజ్ అరుణ్, పట్టణ కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్, సీనియర్ నాయకులు వరయోగుల అనంతస్వామి, చెన్నవేణి రవీందర్, వెల్దండి సంతోష్, బొడిగే వెంకటేష్, బొల్లి సుధాకర్, పోలవేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల జయంతి



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : దాశరథి కృష్ణమాచార్యుల 99వ జయంతి సందర్భంగా సోమవారం తెలంగాణ, సామాజిక ఉద్యమకారులు, మేధావులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాశరథి 1925 జులై 22న మహబూబాబాద్ జిల్లాలోని చిన్న గూడూరులో జన్మించారన్నారు. దొరలు, జమిందారులకు, నిజాంకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. బుద్దుని భోదనలను ప్రచారం చేస్తూనే అభ్యుదయ పంథాను కొనసాగించాడని, ఋతు రాగాలను వర్ణిస్తూనే నిరుపేద రక్తంలో విప్లవాన్ని కాంచాడని తెలిపారు. తెలంగాణను కలవరించిన కవి సింహం దాశరథి అని నాతెలంగాణ కోటి రతణాల వీణ అని నినదించాడన్నారు. మొదట కమ్యూనిస్ట్ గా, తర్వాత కాంగ్రెస్ గా నిజాంపై పోరాటం సాగించాడని ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బానలమేంతో అనే చైతన్య పాటలను రచించాడని చెప్పారు. రుద్రవీణ, తిమిరంతో సమరం అనే కవితలను రచించాడని, తెలంగాణ రైతాంగా పోరాటాలకు, తొలి దశ తెలంగాణ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమాలకు దాశరథి చేసిన పోరాటాలు, రచనలే స్ఫూర్తి,అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసి కో ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, టీపీసీసీ సభ్యులు, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, స్పూర్తి అధ్యక్షులు పందిళ్ల శంకర్, రచయిత వడ్డేపల్లి మల్లేశం, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్, మాలమహానాడు రాష్ట్ర భాద్యులు వెన్న రాజు, ఉపన్యాసకుడు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,అడ్వకేట్ పొన్నాల ఫ్రాన్సిస్, మైదంశెట్టి వీరన్న, గడిపే కొమురయ్య, గడిపే బాలు, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, మాటేటి శ్రీనివాస్, ఆంజనేయులు, నాంపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

## –మండల వ్యవసాయ అధికారి సంతోష్



బెజ్జంకి,సూర్యన్యూస్: రైతు బీమా కోసం రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రైతు బీమా లేని రైతులు 2024 జూన్ 28వ.తేది లోపు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమా కోసం వచ్చే నెల ఆగస్టు 8వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టాదారు వయసు ఆధార్ కార్డు ప్రకారం (18 నుండి 59) సంవత్సరాలు వయస్సు 14-8-1965 నుండి 14-8-2006 వరకు పుట్టిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు బీమా దరఖాస్తు చేసుకునేందు కావలసిన జిరాక్స్ పత్రాలు పట్టా పాస్ బుక్,రైతు ఆధార్, నామిని ఆధార్ తో పాటు నామినీ వివరాలు తెలిపే దరఖాస్తుపై పట్టాదారు సంతకం చేసి మీ వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆగస్ట్ 5వ తేది లోపు అందజేయాలని వ్యవసాయాధికారి సంతోష్ తెలిపారు. గతంలో రైతు బీమా దరఖాస్తులో నామినీ,పుట్టిన తేది వంటి సవరణలు చేసుకోవాలనుకునే రైతులు ఈ నెల 30 తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చని సంతోష్ సూచించారు.

# ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో,రాష్ట్ర అభివృద్ధిలో బోయినపల్లి వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుబీమా – కొండంత ధీమా



కోహెడ మేజర్ :వరికోలు రైతువేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ రైతుబీమా దరఖాస్తులు స్వీకరించడం జరిగింది వారు మాట్లాడుతూ 28/6/2024 నాటికి వచ్చిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను మాత్రమే అర్హులుగా గుర్తింపబడినారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క రైతు,రైతుబీమా పథకానికి అర్హులే రైతు ఏదేని కారణం చేత మరణించినట్లయితే వారి నామిని యొక్క ఖాతాలలో ఐదు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుంది కావున అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుబీమా నామినేషన్ ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం, రైతు యొక్క ఆధార్ కార్డు నామిని యొక్క ఆధార్ కార్డు ప్రతులను జతచేసి మీ వ్యవసాయ విస్తరణ అధికారికి 5/8/2024 నాటికి ఇవ్వగలరు లేనిచో అనుకోని కారణాలవల్ల రైతు మరణించినట్లయితే వారికి రైతు బీమా పథకం వర్తింపబడదు కావున అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతు రైతుబీమా పథకాని సద్వినియోగం చేసుకోగలరు.

# వెంకటాపూర్‌లో డెంగ్యూ కేసు నమోదు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొమ్మ అరుణ్(9) కు డెంగ్యూ వ్యాధి సోకడంతో అతనిని మేడ్చల్ ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు బి ఆర్ఎస్ నాయకులు దయాకర్ తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అధికారులు పదేపదే చెప్తున్నారు. డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైన వ్యాధి అని దోమల వలన వ్యాప్తి చెందుతుందని డెంగ్యూ పై చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ఆగస్టు 5వ తేదీ వరకు రైతు భీమా చేయించుకోవాలి

## వ్యవసాయ మండల అధికారి ప్రవీణ్ కుమార్

దుబ్బాక మేజర్ న్యూస్: రైతుభీమా కొరకు తేదీ 28.06.2024 వరకు భూమి రిజిస్ట్రేషన్ ఐన 18 – 59 సంవత్సరాలు రైతులు దరఖాస్తు చేసుకోవాలనివ్యవసాయ అదికారులు తెలిపారు. పట్టాదారు రైతుభిమా దరఖాస్తు ఫారం, పట్టా పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని స్వయంగా వ్యవసాయ విస్తరణ అధికారిని (ఏ ఈ ఓ)ను కలిసి దరఖాస్తు ఫారాలు సమర్పించవలెను. దీనికి చివరి తేది 5-8-2024. రైతుభీమాలో తప్పుల సవరణకు ఈ నెల 30 వరకు అవకాశం కలదు. రైతు రుణమాఫీకి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే రైతులు తమ ఆధార్ కార్డుతో సంబంధిత ఏ ఈ ఓ లను / ఏం ఏ ఓ ను సంప్రదించవలెను. పంట సాగు నమోదు ఈ వానాకాలంలో పంటలు వేస్తున్న రైతులు తమ పంటసాగు వివరాలను తమ పొలాల వద్దకు వచ్చే ఏ ఈ ఓ ల వద్ద నమోదు చేసుకొనవలెను అని ప్రవీణ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# రాజగోపాల్ పేట ఎస్ఐగా ఎండి అసిఫ్

మేజర్ న్యూస్, నంగునూర్:- రాజగోపాల్ పేట ఎస్ఐ గా ఎండి అసిఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు, అయన కరీంనగర్ కమిషనరేట్ నుండి బదిలీపై రాజగోపాల్ పేటకు వచ్చారు, కాగా ఇక్కడ పనిచేసిన యు భాస్కర్ రెడ్డి కరీంనగర్ కమీషనరేట్ కు బదిలీపై వెళ్లారు

